## 5

# వినయము

క్రైస్తవుని హృదయమే క్రైస్తవ్యం యొక్క హృదయం. ఒక మనిషి హృదయం - మనస్సు లేక మనోభావం - సరిగ్గా లేకపోతే, యిక ఏదీ సరిగ్గా ఉండదు. "క్రీస్తు యేసునకు కలిగిన యీ మనస్సు మీరును కలిగియుండుడని" పౌలు మనకు విన్నపం చేయడంలో వింత లేదు" (ఫిలిప్పీ. 2:5). కొండమీద చేసిన ప్రసంగంలో (మత్తయి 5:3–7:27), ప్రభువు నవ ధన్యతలను ఉపయోగించడంలో వింత లేదు (మత్తయి 5:3–12). క్రైస్తవ్యానికి అవి ప్రాథమిక సూత్రాలైయుంటాయి. దేవుడు మనలను ఏమైయుండ గోరుతున్నాడో వాటికి సంబంధించి ఏడు స్వభావ లక్షణాలను ఆయన స్థాపించాడు. ఈ స్వభావ లక్షణాలు కలిగియుంటే, మనం దీవించబడతాం. అలా జీవించే జీవితం లోకమంతటికి వికటంగా ఉన్నట్టుంది, వారికి హింస అనేది సహజంగానే వస్తుంది. అదే సమయంలో, అలాటి మనో భావాలను నిలుపుకోవడంవల్లనే మనము "లోకమునకు ఉప్పు"ను మరియు "లోకమునకు వెలుగు"ను అయ్యుంటాం.

### "ధన్యులు"

"ధన్యులు" అనే పదం బైబిల్లో అంతటా కన్పిస్తుంది. దావీదు కీర్తనలలో ఎక్కువ ఈ పదంతోనే ప్రారంభమౌతాయి (ఉదా. కీర్తన. 1). కొన్ని కార్యములు ధన్యమైనవని దేవుడు ప్రకటన గ్రంథంలో ఏడు సార్లు పలికాడు.

"ధన్యులు" అనే మాటకు అర్థమేమి? అది మానవాళికి వర్తింపజేసినప్పుడు, దాని ప్రాథమిక భావం సంతోషంగా ఉండడం అని. అది దేవునికి వర్తింపజేసినప్పుడు, ఎఫెసీ. 1:3; 2 కొరింథీ. 1:3, 4ల్లో వలె, దాని ప్రాథమిక తలంపు స్తుతింపబడుట మరియు ఘనపరచుట అని. మానవ జాతికి వర్తింపజేసినప్పుడు దాని ప్రత్యేకమైన విషయమేమంటే, ఆ సంతోషము మన జీవితానికి సంబంధించిన పరిస్థితుల మీద ఆధారపడదు. అది మానవ పరిస్థితులను అధిగమించిన సంతోషము లేక నెరవేర్పు. ఈ ధన్యతను గూర్చి వర్ణించడానికి ఉపయోగింపబడిన యితర పదాలు "విజయము," "నెరవేర్పు," "చక్కని పరిపూర్ణత్వము" అనేవి.

ప్రభువు ప్రసాదించిన ధన్యతలలో, ఆయన బోధించిన జీవితాన్ని జీవించినవారికి నిశ్చయముకాని దీవెన యిస్తానని చెప్పి ఎన్నడు ఆగలేదు. కలిగియుండుడని ఆయన మనకు బోధించిన భావాలను కలిగియుంటే ఏ దీవెన వస్తుందో దానిని సూచించాడు.

విజయవంతంగాను, తృప్తిచెందినట్టుగాను ఉండడమే మనకు కావలసిందని జనులు ఎల్లప్పుడు మనతో చెప్పుతున్నారు. సమస్య ఏమంటే, వారు చెప్పినదంతా మనం చేసికూడా ఏమి లేనట్టుగాను ఒంటరిగాను ఉన్నట్టు అనుకుంటాం. ప్రభువైన యేసు

పద్ధతిని మనం అనుసరించినప్పుడు, మానవుని దృష్టి ప్రకారం – విజయవంతంగా అది మనలను నడిపించవచ్చు, నడిపించకపోవచ్చు – కాని అది యిప్పటికిని, నిత్యత్వానికిని దీవెనగా మనలను నడుపుతుంది.

## “ఆత్మ విషయమైన దీనులు”

అది ఎంతో వింతగా కన్పించవచ్చుగాని, తొలి ధన్యతకు వినయంకావాలి. “నీవు ముందుకు రావాలి” అని యితరులు చెప్తారు. “నీవు నెంబర్ వన్‌గా ఉండాలి” అని వారు ప్రకటిస్తారు. దానికి భిన్నంగా, దేవుడు తనయందు జీవితాన్ని గడపడానికి ఆత్మవిషయమైన దీనత్వం ద్వారానే అని తెలుపుతున్నాడు. క్రొత్త నిబంధనలో, “పేదలు” లేక “పేదరికంలో ఉండడం” అనడానికి రెండు వ్యత్యాసమైన పదాలు తర్జుమా చేయ బడ్డాయి. వాటిలో ఒక దానికి అంచున నివసించడం, మిగిలేది లేకపోవడం అని అర్థం. ఒక దినం పని మానివేస్తే, ఆ దినం మనం తినము అని ఎరిగియుండడం. దీనిని పేదరికపు గీత వద్ద లేక క్రింద జీవించడాన్ని గూర్చి మనం సూచిస్తాం. ఈ సందర్భంలో ఉపయోగింపబడిన పదం అది కాదు.

మరో మాటకు సంపూర్ణంగా ఏమీ లేకుండ ఉండడం. తనకు సొంతమైనదిగా చెప్పుకొనడానికి ఏమియు లేకపోవడం. ఈ లేఖన భాగంలో ఉపయోగింపబడిన పదం యిది. దేవుని ఒకడు సేవించాలనుకుంటే, ఆయనకు తాను సమర్పించగలిగింది తన వద్ద ఏమీలేదనే గ్రహింపుకు అతడు రావాలి. ఆత్మసంబంధంగా దాదాపు అంతా మనంతట మనమే చేసికోగలం, కంచెను దాటడానికి దేవునినుండి కొద్దిపాటి ప్రోత్సాహం వస్తే చాలు అనేది కాదు. మనం మన అపరాధములవలనను పాపముల వలనను చచ్చినవారం. దేవుని కృప లేకుంటే, మనకు నిరీక్షణయే లేదు (ఎఫెసీ. 2:1–8). అత్యంత గొప్ప అవసరంలో ఉన్నట్టు మనలను మనము కనుగొని, దేవుడు మాత్రమే ఆ అవసరాన్ని తీర్చగలడని ఎరుగడమే ఆత్మ విషయమై దీనులై యుండడం.

గర్వ హృదయాలు ఎప్పుడూ దేవునివైపు తిరుగవు. దానికి బదులు, తమను తామే వారికి దేవుళ్లనుగా చేసికొని, తమకు రక్షకులైయున్నట్టు తమ్మును తామే ఆరాధించు కుంటారు. “అహంకార దృష్టిని,” సామెతలు 6:16–19 ప్రకారం, దేవుడు అసహ్యించు కొంటున్నాడంటే ఆశ్చర్యపడనక్కరలేదు. “నాశనమునకు ముందు గర్వము నడుచును. పడిపోవుటకు ముందు అహంకారమైన మనస్సు నడుచును” అని సామెతలు 6:18 అంటుంది. వినయమైన హృదయం లేకుండ ఎవడును దేవునికి సన్నిహితుడు కాలేడు. యాకోబు యిలా వ్రాశాడు,

> కాబట్టి దేవునికి లోబడియుండుడి, అపవాదిని ఎదిరించుడి, అప్పుడు వాడు మీ యొద్ద నుండి పారిపోవును. దేవునియొద్దకు రండి, అప్పుడాయన మీయొద్దకు వచ్చును. పాపులారా, మీ చేతులను శుభ్రముచేసికొనుడి; ద్విమనస్కులారా, మీ హృదయములను పరిశుద్ధపరచుకొనుడి. వ్యాకులపడుడి, దుఃఖపడుడి, యేడువుడి, మీ నవ్వు దుఃఖము నకును మీ ఆనందము చింతకును మార్చుకొనుడి. ప్రభువు దృష్టికి మిమ్మును మీరు తగ్గించుకొనుడి, అప్పుడాయన మిమ్మును హెచ్చించును

(యాకోబు 4:7-10).

దేవుడు మనలను ఉపయోగించుకొని గొప్ప కార్యాలను మనద్వారా చేయించ గలిగాడు. ఏదియెలాగున్నా, ఆయన కుమారుని ద్వారా, మనం దేవుని కృపను, దయను పొందునట్లు మన సొంత పాపపు స్థితిని వినయ మనస్సుతో గుర్తించువరకు, దేవునిచే ఉపయోగింపబడడానికి ఎన్నడు పనికిరాము.

## వాగ్దానము

ఆత్మ విషయమై దీనులైనవారికి అనుగ్రహింపబడే దీవెన ఏమి? "పరలోక రాజ్యము వారిది" (మత్తయి 5:3). మొదట్లో చూడగానే, ఆత్మ విషయమై దీనులమై ఉన్నట్టయితే, ఈ జీవితం గతించిన వెంటనే మనకు పరలోకం ఉంటుంది అనేది సందేశమన్నట్టు మనం ఆలోచిస్తాం. ఆ మాట వాస్తవమే అయినా, యిక్కడ అది ముఖ్య విషయం కాదు. "దేవుని రాజ్యము" అనడానికి బదులు రాజ్యము అనేదాన్ని మత్తయి ఎల్లప్పుడు పరలోక రాజ్యమునే సూచించాడు. మత్తయి ప్రధానంగా యూదులను ఉద్దేశించి వ్రాశాడనేదానికి సంబంధించి కావచ్చు. దేవుడంటే, ఆయన నామమంటే వారికి ఎంత భయమంటే, ఆయన నామము ఎక్కడ వ్యర్థంగా ఉచ్చరింపబడుతుందోనని వారు భయపడుతూ ఉంటారు. అందువలన, ఆయన నామాన్ని ప్రస్తావింపకుండ దేవుని సూచించడానికి "పరలోకము" వంటి మాటలను వారు ఉపయోగిస్తారు.

రాజ్యమంటే ఏంటి? రాజ్యము యొక్క రాకను గూర్చి దేవుని వాక్యము బహు కాలమునుండి మాట్లాడుతుంది? రానున్న ప్రభువు రాజ్యాన్ని గూర్చిన ప్రవచనాలతో అక్షరార్థంగా దానియేలు గ్రంథం నింపబడింది. అటు బాప్తిస్మమిచ్చు యోహానును యిటు ప్రభువైన యేసును వారి ప్రసంగాంశాన్ని "పరలోక రాజ్యము సమీపమై యున్నది"గా చేసికొన్నారు (మత్తయి 3:2; 4:17; 10:7). కొన్ని సందర్భాలలో రాజ్యము సంఘమనే దానికి పర్యాయంగా ఉపయోగించబడింది (మత్తయి 11:11; 16:18, 19). రాజ్యమంటే ఏంటి? ప్రభువైన యేసు యిలా అన్నారు, "-నా రాజ్యము ఈ లోకసంబంధమైనది కాదు; నా రాజ్యము ఈ లోకసంబంధమైనదైతే ... నా సేవకులు పోరాడుదురు (యోహాను 18:36). "... దేవుని రాజ్యము ప్రత్యక్షముగా రాదు. ఎందుకనగా ఇదిగో దేవుని రాజ్యము మీ మధ్యనే యున్నది గనుక, ఇదిగో యిక్కడనని, ఇదిగో అక్కడనని చెప్ప వీలుపడ దని" ప్రభువు తెలిపారు (లూకా 17:20, 21). మన జీవితాలలో దేవునియొక్క ఏలుబడి లేక పరిపాలనయే దేవుని రాజ్యము. రాజ్యములో ఉన్నవాడు తన జీవితాన్ని దేవుని స్వాధీనానికి అప్పగించుకొన్నవాడై యుంటాడు. "రాజ్యము" "సంఘము" అనేదానికి పర్యాయంగా ఉపయోగించినందున, సంఘములోనికి ప్రవేశించునట్టు దేవునికి తన్ను తాను అప్పగించుకొని ఆయనకు నమ్మకంగా మిగిలిపోవాలి.

ఆత్మ విషయమై దీనులైనవారు రాజ్యాన్ని కలిగి యుంటారు, ఎందుకంటే దేవునికి అర్పించుకునే హృదయాలను వారు కలిగియుండి వారి జీవితాలు ఆయన అదుపులో

ఉండడానికి వారు యిష్టపడతారు. అంతరంగంలో ఆత్మ విషయమైన దీనత్వం ఏలుబడి చేస్తూ ఉంటే, "నేనేమి చేయాలని నీవు కోరతావు?" అనేది మన ప్రశ్నయై యుంటుంది. గర్వం ఏలుబడి చేస్తున్నప్పుడు, "ప్రభువా, అద్భుతమైన నా తలాంతును నీవు ఎందుకు వాడుకోవు?" అనేది మన ప్రశ్నయై ఉంటుంది.

## ముగింపు

ఆత్మ విషయమై దీనులైయుండే దానికంటే, ఆత్మవిషయమైన దీనత్వమంటే ఏమో నేర్చుకొనడం బహు సులభం. వినయముగలవారమై ఉండాలంటే, మన దోషము మరియు పాప స్థితిమీద వెలుగుపడేలా మనం సమయం తీసికోవాలి. మనం పౌలుతో పాటు, "నేను ప్రధాన పాపిని" అని ఒప్పుకోవలసి యుంది. మన సొంత మంచితనం మీద ఆనుకోడం మానుకున్నప్పుడు, సహాయము, నిరీక్షణ మరియు బలము కొరకు దేవుని మీద మనం ఆనుకోవచ్చు.